మరో ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition

బాబుకు క్లీన్‌చిట్.. ప్రాతిపదిక ఏది?

సీమెన్స్ కేసులో 2026 జనవరిలో చంద్రబాబు పాత్రకు ఆధారాలు లేవంటూ ఏపీ సీఐడీ దాఖలు చేసిన క్లోజర్ రిపోర్టును విజయవాడ కోర్టు ఆమోదించినట్లు వార్తలు వచ్చాయి. 2026ఫిబ్రవరిలో ఈడీ అనుబంధ ప్రాసిక్యూషన్ ఫిర్యాదులోనూ చంద్రబాబును నిందితుడిగా చేర్చలేదు. నిధుల అక్రమ మళ్లింపులో ఆయన పాత్ర కనిపించలేదని ఈడీ పేర్కొన్నట్లు వార్తలు వచ్చాయి. ఈ పరిణామాలు గమనిస్తే ప్రజలకు అనుమానం కలగక మానదు. అదే సమయంలో ప్రభుత్వ ధనం మళ్లింపునకు సంబంధించిన దర్యాప్తులో ఏయే ఆధారాలను పరిశీలించి ఈ నిర్ణయానికి వచ్చారన్న ప్రశ్నకు సమాధానం లేదు. ప్రాజెక్టు ఆమోదాలు, నిధుల విడుదల, చెల్లింపుల ప్రక్రియ, సంబంధిత అధికారుల పాత్రను ఏ విధంగా పరిశీలించారు? ప్రభుత్వ నాయకత్వానికి నేరపూరిత సంబంధం లేదన్న నిర్ధారణకు దారితీసిన ఆధారాలేమిటి? చట్టపరంగా వెల్లడించగల దర్యాప్తు వివరాలను ప్రజల ముందు ఉంచాలి. అప్పుడే దర్యాప్తుపై విశ్వసనీయత ఉంటుంది. సీఐడీ క్లోజర్ రిపోర్టును సవాలు చేస్తూ మాజీ ఏపీఎస్ఎస్‌డీసీ చైర్మన్ అజయ్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించిన అంశం కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. ఆ న్యాయపరమైన సవాలుకు సంబంధించిన పరిణామాలపైనా స్పష్టత రావాలి.

Main Edition
11 Oct 2026 Page No. 2